విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 1 | **పాఠం పేరు మాతృభావన**<br>• చదవండి, ఆలోచించి చెప్పండి. నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు. కవి పరిచయం<br>• ప్రవేశిక<br>• పరస్త్రీలు తల్లితో సమానమనే విషయాన్ని పాఠం ద్వారా తెల్పటం, సోన్‌దేవుని విజయ గర్వం, శివాజీ ఆగ్రహం, శివాజీ చింతన, శివాజీ నడవడి, శివాజీ హితవు. సారాంశం, అవగాహన – ప్రతిస్పందన వ్యక్తీకరణ సృజనాత్మక భాషాంశాలు. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | తల్లి గొప్పదనం విద్యార్థులచే గుర్తింపజేయటం సోన్ దేవుని విజయోత్సాహం – శివాజీ – ఆగ్రహం – ఆజ్ఞ – సోన్‌దేవుని సమాధానం. శివాజీ స్త్రీల గొప్ప తనాన్ని ప్రశంసించుట. శివాజీ యవనస్త్రీకి ఇచ్చిన హామీని అమలు చేయుట, సోన్‌దేవునికి హితం పలుకుట సారాంశము తెల్పుట.<br>1. అవగాహన ప్రతిస్పందన<br>• కింది అంశాలను గురించి చర్చించండి లోని అ, ఆ ప్రశ్నలు<br>• * గుర్తు గల పద్యాలకు ప్రతిపదార్థాలు.<br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో సమాధానం రాయండి. 3 ప్రశ్నలు<br>• కింది ప్రశ్నలకు 10 వాక్యాల్లో జవాబు రాయండి. శివాజీ ఏకాంకిక / ఏకపాత్ర.<br>"స్త్రీ రత్నములు పూజ్యులు" సొంత అనుభవాల ద్వారా సమర్థన. శివాజీ వ్యక్తిత్వం, స్త్రీల పట్ల మన నడవడి బాధ్యతలపై నినాదాలు – సూక్తులు. పదజాలం, వ్యాకరణాంశాలు, కవిపరిచయం, నేపథ్యం, ప్రక్రియలు | • అవగాహన ప్రతిస్పందన పాఠం ఆధారంగా 4 ప్రశ్నలకు జవాబులు సేకరించి రాయండి.<br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకతలోని 3 ప్రశ్నలకు జవాబులు సేకరించటం.<br>• సోన్‌దేవుని మనస్తత్వం, శివాజీ యవనకాంతతో "మాతా తప్పు సైరింపు మీ అని అనుటపై విద్యార్థి అభిప్రాయం విద్యార్థినులను గౌరవించే విధానం తప్పటం.<br>భాషాంశాలు<br>• పదజాలం, పర్యాయపదాలు, వ్యుత్పత్త్యర్థాలు, నానార్థాలు. | • చదవండి – ఆలోచించి చెప్పండిలోని ప్రశ్నలు 5. ఆలోచించి చెప్పండి 12 ప్రశ్నలు<br>• అవగాహన ప్రతిస్పందనలోని స్త్రీలపై జరిగే దాడులకు కారణాలు – నివారణోపాయాలు, కుటుంబం – సమాజ అభివృద్ధిలో స్త్రీల పాత్ర గూర్చి చర్చ పదజాలం గడి పూరణ, ప్రకృతి–వికృతులు, జతపరచడం, సీసపద్యలక్షణం తెలుసుకొనుట. నీకు తెలిసిన పురాణస్త్రీ గూర్చి సవివరముగా తెలియజేయుము. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 2 | **అమరావతి**<br>• చదవండి, ఆలోచించి చెప్పండి. నేపథ్యం: చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యం కల అమరావతి నూతన రాజధానిగ నిర్మితమైంది. దక్షిణ భారతాన అమరామారాన్ని స్థాపించి బౌద్ధ మతాన్ని విశ్వవ్యాప్తం చేసాడు. ధరణికోట శాతవాహనుల రాజధాని క్రమంగా అమరావతిగా మారింది. అనేక వంశాలు పరిపాలించాయి. 18వ శతాబ్ధిలో వైభవంగా వెలిగింది. అనేర మతాలు, సంప్రదాయాలు కన్పిస్తాయి. బుద్ధుడు దర్శించిన నగరం నాగార్జునిచే విశ్వవిద్యాలయం స్థాపించబడింది. పంచారామాలలోని అమరరామలింగేశ్వర స్వామి గుడి ఉంది. శిల్పశాస్త్రానికి ఖాణాచి ఈ నగరం. బౌగోళిక పరిస్థితులు, నగర నిర్మాణానికి శంఖు స్థాపన, నిర్మాణం ఆంధ్రుల కోరిక వివరించాలి. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | • అమరావతి పూర్వవైభవం, నేటి నిర్మాణం మొ॥లైన విషయాలు వివరించాలి. తెలుగు వాని కీర్తి అమరావతి వైభవం. పరిపాలకులు, కాలానుగుణ మార్పులు, వివిధ మత సాంప్రదాయాలు, బుద్ధుని ఆగమనం, నాగార్జునుడు, విదేశియాత్రికులు, అమరారామఖ్యాతి. ఆధ్యాత్మికకేంద్రం, శిల్పకళలకు కాణాచి, నగర నిర్మాణం శంఖుస్థాపన, ప్రణాళికలు వివరించాలి. చదవండి. ఆలోచించి చెప్పండి - 15 ప్రశ్నలు, కవిపరిచయం, నేపథ్యం - ప్రక్రియలు, వ్యాసం<br>1. అవగాహన ప్రతిస్పందన<br>• 1, 2, 3 ప్రశ్నలు<br>2. వ్యక్తీకరణ - సృజనాత్మకత - లఘుప్రశ్నలు- వ్యాసరూపప్రశ్నలు<br>• సాంస్కృతిక వైభవం (నగర)<br>• నగర గొప్పతనం<br>• అమరావతి నగర ప్రశంసా విధము తెల్పుట<br>3. భాషాంశాలు పదజాలం - అర్థాలు, పర్యాయపదాలు, సొంతవాక్యాలు, వ్యాకరణాంశాలు - అనునాసిక, పడ్వాది సంధులు, గుర్తింపు, సూత్రం, ప్రత్యక్ష, పరోక్ష కథనాలు, అతిశయోక్తి అలంకారాలు | • నేపథ్యం ప్రక్రియలు కంఠస్థం<br>• అవగాహన-ప్రతిస్పందన వ్యక్తీకరణ-సృజనాత్మకత - 4 లఘు ప్రశ్నలకు సమాధానములు సేకరణ - కంఠస్థం. | • చదవండి - చెప్పండి 15 ప్రశ్నలకు జవాబులు సేకరణ. అవగాహన - ప్రతిస్పందనలోని 1,2,3 ప్రశ్నలకు జవాబులు సేకరిస్తారు. శిల్పులను ప్రశంసిస్తూ లేఖ అమరావతి. అనుభూతి కవిత |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 3 | **పాఠం పేరు జానపదుని జాబు**<br>• ఉత్తమ వాంఛకు అభినందన పట్నం - పల్లె జీవిత విధానాలు మహాత్మాగాంధీ అభిప్రాయం పల్లెపై, పల్లెటూరి లేఖలు, జానపదుని జాబులు. కవిపరిచయం, నేపథ్యం, ప్రక్రియ, ప్రవేశిక గ్రామాల్లోని అస్థిర భావం, పిల్లలపై పెద్దల ప్రేమ, పిల్లల అభిలాష, కుటుంబ కలివిడితనం, లెక్కకు వాస్తవానికి అంతరం, బతుకుస్వార్థం, లెక్కచేయకపోవడం, పల్లెటూళ్ళ కన్నీరు. గ్రామోద్ధరణం, పూజా సముదాయం కోరిక, జాగారం, పల్లెటూరి ప్రశాంతత కష్టం ఒకళ్ళది ఫలితం మరొకరిది. రైతుల దీనగతి, పురిటిలోనే సంధి, పాత పరిచయాల పరిస్థితి, పల్లెటూళ్ళు ఇచ్చే ఆనందం, (కవిపరి) ఇవి చేయండిలోని అవగాహన, ప్రతిస్పందన, వ్యక్తీకరణ - సజృనాత్మకత, భాషాంశాలు. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | కవిపరిచయం నేపథ్యం ప్రక్రియ చదవండి. ఆలోచించి చెప్పండి. నేపథ్యం, లేఖల ఉపయోగం, గ్రామ పరిస్థితులు<br>కవిపరిచయం - బోయిభీమన్న<br>పాఠ్యాంశము - సారాంశము, ముఖ్యాంశాలు<br>అవగాహన - ప్రతిస్పందన - 5 ప్రశ్నలు<br>2. వ్యక్తీకరణ - సృజనాత్మకత<br>లఘుప్రశ్నలు<br>1. కాలం చాలా విలువైనది. కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది. పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి.<br>వ్యాసరూప ప్రశ్నలు<br>1. పల్లెటూళ్ళు కలకలలాడాలంటే ఏమి చేయాలి.<br>2. పల్లెటూళ్ళు ప్రశాంత జీవనానికి పుట్టిళ్ళు<br>భాషాంశాలు<br>• పదజాలం, ఖాళీల భర్తీ, సొంత వాక్యాలు, వాక్యాల వివరణ<br>వ్యాకరణాంశాలు<br>• సంధి పదాలు విడదీసి సూత్రసమన్వయం సంక్లిష్ట వాక్యాలుగ మార్చటం.<br>• ప్రాతాది సంధి సూత్రం అనుమానోప పద్ధతి | • నేపథ్యం ప్రక్రియ ప్రక్రియ విధానం తెలుసుకొనును. అవగాహన - ప్రతిస్పందన<br>2. వ్యక్తీకరణ - సృజనాత్మకత కాలం విలువ, కష్టం ఒకళ్ళది. ఫలితం మరొకరిది. పల్లెటూళ్ళు కన్నీళ్ళు పల్లె<br>వ్యాసరూప ప్రశ్నలు.<br>• పల్లెజనుల సంబంధాలు ప్రకృతి దృశ్యాలు వర్ణనతో మిత్రునికి లేఖ<br>భాషాంశాలు<br>• పదజాలం, సొంతవాక్యాలు, చమత్కారం, కష్టఫలం వాక్యాల వివరణ. గ్రామోద్ధరణం, కలుపుదీయడం, సంశ్లిషవాక్యాలుగా మార్చడం.<br>• రాము పాఠం చదివాడు. రాము పాఠం అర్థంచేసుకున్నాడు.<br>సంయుక్త వ్యాక్యాలు<br>• రామకృష్ణుడు గురువు వివేకానందుడు శిష్యుడు ఆయన కవి, ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త<br>• పూరెమ్మ, మీగడ పూదోట. | • చదవండి - ఆలోచించి చెప్పండి 14 ప్రశ్నలు.<br>• అవగాహన ప్రతిస్పందన పల్లెలు పట్నాల తారతమ్యాలు రైతుల సంఖ్య తగ్గటానికి కారణాలు, సందర్భాలు, కీలక పదాల గుర్తింపు కవిప్రస్తావించిన విషయాలు, వ్యవసాయదారుల కష్టం, చదువరులు, పట్నవాసులు, పట్టణ మిత్రునికి ఆహ్వానలేఖ, బోయిభీమన్న గూర్చి స్వగతం.<br>వ్యక్తీకరణ - సృజనాత్మకత<br>• జానపదునిజాబు ఆధారంగా నినాదాలు, సూక్తులు.<br>భాషాంశాలు.<br>• పొద్దస్తమానం సాన్నిధ్యం, కడుపులు మాడ్చుకొను. అడుగున పడిపోవు.<br>• భాషాంశాలు, పదజాలం ఉన్నదంతా ఊడ్చుకోవడం. పురిటిలోనే సంధి కొట్టడం.<br>• సంక్లిష్ట వాక్యాలు వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు. ప్రాతాది సంధి కందామరలు ప్రాయిల్లు. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 4 | **పాఠం పేరు వెన్నెల**<br>• వెన్నెల– ప్రకృతి వర్ణన సూర్యాస్తమయం, సంధ్యోదయం, చీకటి. చంద్రోదయం చంద్రకాంతి వాప్తి –కావ్యప్రక్రియ, కవిపరిచయం, ప్రవేశిక.<br>• పద్మిని పతిభక్తి, నిశాసతి నాట్యం, కాటుక భరిణె.<br>• చంద్రకిరణములు, వెన్నెల్లో చంద్రబింబం, చంద్రకాంతి వ్యాప్తి.<br>• సారాంశము<br>• అవగాహన ప్రతిస్పందన.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• భాషాంశాలు. | పాఠ్యగ్రంథం, హెచ్ఎల్–5306 కోడ్,క్యూఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | వసంతఋతు వర్ణనాంతరం సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని, ప్రకృతి మార్పుల రమణీయ వర్ణనలు తెలియజేయటం.<br>కావ్య ప్రక్రియను దెల్పటం. కవిపరిచయం తెల్పుట.<br>చందమామ గొప్పదనం తెలుపుట<br>సూర్యుడు – పద్మములు అనుబంధము.<br>సంధ్య – నాటక రంగస్థలముల పోలిక, కాటుక భరిణె.<br>చంద్రకిరణములు, చందమామ, కలువపూలు, చంద్రకాంత శిలలు, చకోరపక్షులు, మొదలైన వాటి వర్ణనలు తెలుపుట<br>సారాంశము.<br>1. అవగాహన ప్రతిస్పందన<br>• ప్రకృతి వర్ణన – అనుభూతి, సందర్భవర్ణన, పోతన–ఎర్రనల పద్యపోలిక. భావస్ఫోరక పఠనము.<br>• 2, 5, 7 పద్యాలకు ప్రతిపదార్థాలు<br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• లఘుప్రశ్నలు – సమాధానములు వ్యాసరూప ప్రశ్నలు సారాంశం 20 వాక్యాలకు కుదింపు. | • కావ్యప్రక్రియ తెలుసుకొనును<br>• అవగాహన ప్రతిస్పందన 2వ పద్యప్రతిపదార్థము చుక్కపద్యాల పూరణ<br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకత ఈ పాఠంలో కవి వెన్నెలను వర్ణించడానికి ఎన్నుకొన్న అంశాలు.<br>వ్యాసరూపప్రశ్నలు.<br>• ప్రకృతి దృశ్యం / సన్నివేశం / సమయం వర్ణన | • చదవండి – ఆలోచించి చెప్పండి 14 ప్రశ్నలకు జవాబులు సేకరించండి.<br>• అవగాహన ప్రతిస్పందన ప్రకృతి వర్ణన – అనుభూతి. నచ్చిన సందర్భం, ఎర్రన, పోతనలు వర్ణించిన పద్యముల పోలిక వడిగొని పద్య పూరణ, ప్రతిపదార్థసేకరణ.<br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకత లఘుప్రశ్నలు<br>• కాటుక గ్రుక్కి నట్టి కరవంబున జగదండ ఖండ మమరె వాక్య సందర్భ వివరణ. వ్యాసరూప ప్రశ్నలు పాఠం వెన్నెల ఆధారంగా ఎర్రన రచనాశైలి. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | బడిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | భాషాంశాలు<br>• పదజాలం, అర్థాన్ని గ్రహింపచేయటం, సొంత వాక్యాలను రాయించటం, నానార్థాలు గుర్తింప చేయటం. పర్యాయపదాలు రాయించటం, ప్రకృతి వికృతులను రాయించటం.<br>వ్యాకరణాంశాలు<br>• సంధి పదాలు గుర్తించి, వాటిని విడదీయించి, సూత్రములు రాయించటం. సవర్ణదీర్ఘ, గుణ, ఉత్వసంధులు, యణాదేశ, అత్వ, ఇత్వ, త్రిసంధులు, నలుదెసలు, సూర్యచంద్రులకు విగ్రహవాక్యములు రాయించి సమాసాలు గుర్తింప చేయడం.<br>• ఆటవెలది పద్య లక్షణాలు తెలియజేయడం. | • అర్థ సంగ్రహణం<br>• దివి, మిక్కుటము<br>• వెల్లి, కుండలి, చాడ్పు, కౌముది, తమంలకు పర్యాయపదాలు రాయగల్గటం. ధర్మము, చందురుడు, రాత్రి, సంధ్యలకు ప్రకృతికి వికృతి రాయించటం.<br>• చంద్రికాంబోధి అత్యంత, అవ్విధమును తేందు, దివసేంద్రుదెసలను, మొండొండ నలుదెసలు, సూర్య చంద్రులలో సమాసములు తెలుసుకొనును.<br>• ఆటవెలది పద్య లక్షణ సమన్వయం చేయును. | • అర్థసంగ్రహం, దివి, మిక్కుటం, కాకుండా స్మితకాంతి రజనీకరబింబము 'నిట్టపొడుచుకు' నానార్థాల సేకరణ వెల్లి, కైరవం, చంద్రుడులకు పర్యాయపదాల సేకరణ, దిశ, నిశ, గరువము, జతనము దెస, ప్రకృతి కి వికృతి - వికృతికి ప్రకృతి రాయటం ఇత్వసంధి ఉదాహరణ సేకరించడం. |

విషయం : తెలుగు

| వారు | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 5 | **ధన్యుడు**<br>• చదవండి, ఆలోచించి చెప్పండి. లఘు పతనకుడు మంధరునికి హిరణ్యకుని పరిచయం చేయటం.<br>• సజ్జన సాంగత్యం మంచిది కథా ప్రక్రియను తెల్పుట రచయితను పరిచయం చేయుట.<br>• లోభరహితంగా ఇతరులకు సహాయం చేయాలి. హిరణ్యకుని పూర్వ వృత్తాంతం.<br>• చూడా కర్ణవీణాకర్ణుల సంభాషణ చూడా కర్ణుని ఉక్తి<br>• చూడాకర్ణుని చింతన యచ్చోటును చూడా కర్ణుడు విడిచి నిర్జన వనము చేరుట. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | చదవండి ఆలోచించండి చెప్పండి. ఉద్దేశం తెల్పుట, ప్రక్రియ, కవిపరిచయం తెల్పుట. నీతిని, తెల్సుకొనుట నిజాయితీగ ప్రవర్తించుట. లోభ రహితముగ సహాయము చేయవలెననుట తెల్పుట.<br>• హిరణ్యకుని పూర్వవృత్తాంతం - ఎలుక - ధనిక - పేదల తేడా, ధనము లేకపోవుటచే వచ్చు కష్టములు తెల్పుట.<br>• ధన్యుని గూర్చి చూడా కర్ణుని అభిప్రాయము, చూడాకర్ణునిప్రవాసము తెల్పుట. | • అవగాహన చేసుకొనును కవిని గూర్చి, ప్రక్రియను గూర్చి, లోభ రహితము గూర్చి తెలుసుకొని ఆచరించును.<br>• హిరణ్యకుని, ఎలుక, ధనము లేమిని గూర్చి తెలుసుకొనును<br>• ధన్యుడు ఎలా ఉంటాడో తెలుసుకొనును ప్రవాసము గూర్చి తెలుసుకొనును. | • చదవండి - ఆలోచించండి. చెప్పండి 11 ప్రశ్నలకు జవాబులు సేకరించును.<br>• గ్రాంధికవాక్యములు ఎలా పఠించాలో అవగతము చేసుకొనును. గ్రాంధిక వాక్యములను ఆధునిక వాక్యములుగ మార్చగల్గును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • సంసార విషవృక్షఫలములు తెల్పుట. మంధరుని ఉక్తి హిరణ్యకుని సమాధానము.<br>• అవగాహన – ప్రతిస్పందన – చూడాకర్ణుని మాటలపై ధనలోభము. సర్వఆపదలకు మూలముపై అభిప్రాయం రాబట్టుట ధన్యుడు విశ్లేషణ, సందర్భ వివరణ, భావపూరణ.<br>• భాషాంశాలు, పదజాలం, అర్థాలు, సొంతవాక్యాలు, వ్యుత్పత్యర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు. రాయించడం.<br>• వ్యాకరణాంశాలు – సరళ, గసడదవదేశ సంధి, సూత్రాలు రాయించడం. | | • చూడాకర్ణుని వనవాసము తెల్పుట మంధరుని మాటలు తెలుపుట. బుద్ధిమంతుని తత్త్వము తెలుపుట. జీవనార్థము గూర్చి తెలుపుట. మంధరుని మాటలకు హిరణ్యకుడు చూపిన కృతజ్ఞతను తెలుపుట.<br>1. అవగాహన ప్రతిస్పందన<br>• చూడాకర్ణుని మాటలపై, ధనలోభము పై విద్యార్థుల నుండి అభిప్రాయం రాబట్టుట ధన్యుడు అనే శీర్షికను విద్యార్థులచే విశ్లేషింప జేయటం. సందర్భాలు విద్యార్థులచే చెప్పించడం.<br>వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• లఘుప్రశ్నలకు జవాబులు విద్యార్థులచే రాబట్టుట.<br>వ్యాసరూప ప్రశ్నలు<br>• అర్థనాశం, మనస్తాపం, గృహమశ్చరితం, వంచనం, పరాభవంపదాలు విద్యార్థులు అర్థం చేసుకునేటట్లు వివరించడం. మంధరుని మాటలను విద్యార్థులచే సమర్థింప చేయడం.<br>సృజనాత్మకత<br>• చూడా, వీణా కర్ణుల సంభాషణ, ఈ కథను చిన్న నాటికగా విద్యార్థులచే రాయించుట. | • వనవాసము గూర్చి తెలుసుకొనును. ఆపదలో ఉన్న వానికి చేసిన సహాయము. స్వాంతనపరచు మాటలను అవగతం చేసుకొనును.<br>వ్యక్తీకరణ – సృజనాత్మకత<br>• లఘుప్రశ్నలు 1,2లకు జవాబులు సేకరించి రాత పుస్తకంలో రాయండి. అవగతమైన పదాలను గూర్చి రాత పుస్తకంలో రాయండి. విద్యార్థులు మంధరుని మాటలకు సమర్థిస్తూ రాత పుస్తకంలో రాస్తారు.<br>• చూడా, వీణా కర్ణుల సంభాషణను రాత పుస్తకంలో రాయును. | • ప్రవాసము వలని ఆవశ్యతకను గుర్తించండి.<br>• అవగాహన ప్రతిస్పందనలోని 1,2,3,4 ప్రశ్నలకు జవాబులు సేకరించి రాతపుస్తకంలో రాయండి.<br>• చిన్నయసూరి విశేషాలు రాయగల్గును.<br>• ధన్యుడు కథను చిన్న నాటికగా రాయగలుగును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • విగ్రహవాక్యాలు రాయించి సమాసాల పేర్లు రాబట్టగలగటం.<br>• పుంప్వాదేశ సంధి, వివరణ<br>• గ్రాంధిక ఆధునిక వాక్య, మాండలిక శైలుల వివరణ. | | భాషాంశాలు<br>పదజాలం, నిదాఘ, లాతి, తిరియుట, ఉదరము పదములకు అర్థాలు గ్రహింపచేయుట. ప్రకృతి వికృతులను పాఠం నుండి వెతికించి విద్యార్థులచే రాయించుట. వ్యుత్పత్త్యర్థాలు రాయించుట. నానార్థాలు పర్యాయపదాలు రాయించుట.<br>• మూర్ధము, బలము, వివరము, జంతువులకు పర్యాయ పదాలు గుర్తించును. వ్యాకరణాంశాలు- పరివ్రాజకుడు గలడు, సరళ, గసడదవాదేశ సంధి సూత్రములు అవగాహన చేయించుట. సమాసాలు గుర్తింప చేయుట.<br>• పుంప్వాదేశ సంధిని వివరించెదను. వచనంలో శైలీ భేదంను తెలుపు. | • తిరియుట, ఉదరములకు అర్థములు గ్రహించును. శబ్దం, బోనం, గేము, ప్రకృతి, వికృతులు గుర్తించుట. పుత్రుడు, ఈశ్వరులకు గుర్తించుట. సరళ గసడదవాదేశ సంధిసూత్రాలు గ్రహించును.<br>• సేవావృత్తి, మృదరములను విగ్రహవాక్యములు రాసి సమాసనామము పేర్కొనును.<br>• పుంప్వాదేశ సంధిని గ్రహించును.<br>• గ్రాంధిక, ఆధునిక, మాండలిక శైలులను గుర్తించును. బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘ నదీపూర్వములట్లు వినాశము నొందును. ఆధునీకరించును. | • నిదాఘ, లాతి పదములకు అర్థము గ్రహించును.<br>• కర్జం, గారవం, చట్టం, దమ్మము, సంతసం,లకు ప్రకృతి, వికృతులు గుర్తించి రాయును.<br>• దేహి, మూషికములకు వ్యుత్పత్త్యర్థము గ్రహించును. వివరము, ఫలము, నానార్థాలు గ్రహించును. జంతువు, బలములకు పర్యాయపదాలు గ్రహించును. సరళ, గసడదవాదేశ సంధి ఉదాహరణలు, సూత్రాలు సేకరించును. చంపక వతియను పట్టణము, మహాభాగ్యము, పదాబ్జములు కలువకన్నులు, మామిడి గున్నలకు సమాసములు పేర్కొనును. వివేకహీనుడైన ప్రభువును సేవించుట కంటే వనవాసముత్తమము చిలుక కొయ్యమీది కెగిరి పాత్రమునందున్న యన్నము భక్షించిపోవుచున్నది. ఆధునీకరించును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 6 | **శతక మధురిమ**<br>• శతక మధురిమ శతక పద్యాలు అందరికి మార్గదర్శకాలు. చదవండి – ఆలోచించి చెప్పండి. నేపథ్యం. ప్రక్రియ 1వ పద్యం, కవిపరిచయం.<br>• 2, 3 పద్యాలు మూర్ఖులను మార్చాలని ప్రయత్నించకూడదు. లక్ష్మీదేవి గుట్టుగ అనుగ్రహించు విషయములు తెలియజేయుట.<br>• 4,5,6 పద్యాలు కవి పరిచయాలు, సత్కార్యం చేయు బుద్ధి ప్రజలలో ఉండాలని, గుణవంతుడు తనకు అపకారము జరిగిననూ ఇతరులకు మేలు చేస్తాడు. అనే విషయాలు తెలుయజేయుట.<br>• పలుకు మహాత్ములు ఇతరులు నీచ వాక్యములను పట్టించుకోరు అనే విషయం తెల్పుట. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | • ఆలోచించండి – చెప్పండి.<br>• నేపథ్యం, ప్రక్రియలు తెలియజేయుట 1వ పద్య కవి ఏనుగులక్షణకవిని గూర్చి తెలుపుట. పద్యము రస, భావానుగుణముగ మాదిరి పఠనము చేయుట. భావము విశదీకరించుట.<br>• కరిరాజున్ .... ను కారోక్తులన్, అను పద్యము రస, భావాను గుణముగ మాదిరి పఠనము చేయుట భావము విశదీకరించుట.<br>• 4,5,6 పద్యాలు రస, భావాను గుణముగ పఠించి, భావం తెలియజేయుట. మనుజునకు తనదేశ, భాష, మత ఆచారాలఔన్నత్యానికి మంచి పనులు చేసే బుద్ధి ఉండాలి.<br>• సద్గుణుడు తనకు అపకారము చేసిన వారికి కూడా మేలు చేస్తాడు. ధర్మము పాటించే వారిని ఇతరులునిందించిననూ ధర్మము పాటించే వారికి ఏ మాత్రం లోపం రాదు. | చదవండి.<br>• నేపథ్యం, ప్రక్రియలు తెలుసుకొనును. నీరము – గొల్చువారికివే పద్యము కంఠస్థం చేసి ప్రతిపదార్థము రాయును.<br>• పద్యం కంఠస్థము, ప్రతిపదార్థ సేకరణ చేయును. పట్టుగ ..... పయోనిధి పద్యము కంఠస్థం, ప్రతిపదార్థసేకరణ చేయును.<br>• తన దేశంబు .... భక్తి చింతామణి పద్యం కంఠస్థం, ప్రతిపదార్థ సేకరణ చేయును. కవిపరిచయము తెలుసుకొనును. | • చదవండి – ఆలోచించి చెప్పండి 16 ప్రశ్నలకు సమాధానముస్త్రలు సేకరించును. నేపద్యము రాసుకొనును.<br>• కరిరాజున్ .... కారోక్తులన్ పద్యము గూర్చి తెలుసుకొనును. 1,2,3 పద్యాల కవిపరిచయము సేకరించును.<br>• ఉరుగుణా ...... భాస్కరా స్థిరతర ....... భాస్కరా రెండు పద్యములు, కవిపరిచయాలు, ప్రతిపదార్థములు సేకరించును. |

విషయం : తెలుగు

| వ.సం./వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • 7,8,9 పద్యాలు, కవిపరిచయాలు దేవుని సేవిస్తాను.<br>• మనిషి శాశ్వతం కాదు<br>• చేయకూడని పనుల అనే విషయాలను తెలుపుట.<br>• సారాంశము, తెలియజేయుట<br>• అవగాహన - ప్రతిస్పందన విషయము అవగతము చేయుట. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | 7, 8, 9పద్యాలు రసభావానుగుణముగ పఠించి భావం విశదీకరించుట.<br>• మీగడ పంచదాలకు దేవుడు - సేవలకు గల పోలికను.<br>• పరధనము కోరకూడదు. మనిష శాశ్వతం కాదు.<br>• చేయకూడని పనులను గూర్చి తెలియజేయుట<br>• మనిషికి - నీటి చుక్కకు పోలిక, మూర్ఖులను మార్చరాదు. దానం ఓర్పుతో చేయాలి. ప్రజలు మంచిబుద్ధి కలిగి ఉ ఒడాలి. పెరుగుకు మంచి వాడికి పోలిక, ధర్మవర్తనుడు దుర్జనులతిట్లకు చలించడు. మీగడ పంచదారలకు దేవుడు - సేవలకు పోలిక, పరద్రవ్యమును ఆశించకూడదు. చేయకూడని పనులు చేయరాదు. అనే విషయాలు విద్యార్థుల నుండి రాబట్టుట.<br>• ఆచారం, సత్కారం, న్యాయం, దాస్యం, గురించి విద్యార్థుల చే మాట్లాడింపజేయుట విద్యార్థులచే కొన్ని పదాలు ఏ పద్యంలో ఉన్నవి చెప్పింప చేయటం. పాద భంగం లేకుండా పద్యాలు పూరింప చేయటం, పద్యం చదివింపచేసి ప్రశ్నలకు జవాబు రాయించటం. | • 7, 8 పద్యాలకు కవి పరిచయాలు, పద్యం కంఠస్థం, ప్రతిపదార్థ,సేకరణ చేయును.<br>• సారాంశము సేకరించును.<br>• నీరము .... కొల్చువారికీన్, తనదేశంబు... భక్తిచింతామణి అనే పద్యాలు చూడ కుండా పాదభంగం లేకుండా పూర్తి చేయును. "సత్యసూక్తి .... సాధకంబు పద్య ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయును | • 9వ పద్యమునకు భావము సేకరించును. కవిపరిచయం సేకరించును.<br>• సారాంశమును సేకరించి వ్రాత పుస్తకములో రాసుకొనును.<br>• ఆచారం, సత్కార్యం, న్యాయం, దాస్యంల గురించి మాట్లాడును. అనామకమై నశించడం సముద్రాన్ని తియ్యగా మార్చడం, సముద్రంలో కాకిరెట్ట అనే వాక్యాలకు పద్యపాదాలు గుర్తించును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | **పాఠం పేరు శతకమధురిమ**<br>**వ్యక్తికరణ – సృజనాత్మకత**<br>• లఘు ప్రశ్నలకు సమాధానాలు విద్యార్థులచే గుర్తింప చేయుట వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు విద్యార్థుల నుండి రాబట్టుట సృజనాత్మకతగా లేఖను, ప్రశ్నావళిని విద్యార్థులచే రాయించుట.<br>భాషాంశాలు<br>• పదజాలం, పదాలకు అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పర్యాయపదాలు, రాయించుట, సొంతవాక్యాలు రాయించుట, ప్రకృతి వికృతులు గుర్తింపచేయట.<br>వ్యాకరణాంశాలు<br>• వృత్త్యనుప్రాసాలంకారమును గుర్తింపచేయుట. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | వ్యక్తీకరణ సృజనాత్మకత విద్యార్థుల నుండి లఘు, వ్యాస, సజ్ఞనాత్మక ప్రశ్నలకు జవాబు రాబట్టుట.<br>• ఉత్తములు, ముష్కరుడు, లాలన, ఘనత, మర్మములకు అర్థములు గ్రహింప చేయుట, భాస్కరుడు, పయోనిధి, దాశరథిలకు వ్యుత్పత్త్యర్థములు గుర్తింప చేయుట. లక్ష్మి, దేహం, నీరము, పయోనిధిలకు పర్యాయపదాలు గుర్తింపచేయుట. వాక్యాలలోని ప్రకృతి వికృతులను గుర్తింప చేయుట ఉదాహరణల ద్వారా వృత్త్యనుప్రాసాలంకారమును గుర్తింప చేయడం. | • వ్యక్తీకరణ – సృజనాత్మకత లఘు ప్రశ్నలు అ, ఇ లకు జవాబులు సేకరించును. సజ్జన లక్షణాలు, నైతిక విలువలకు జవాబులు వ్యాసరూపంలో రాయగలుగును. శతక కవుల ఇంటర్వ్యూకు కావలసిన ప్రశ్నావళి తయారు చేయును.<br>• ఉత్తముడు, మర్మములకు అర్థములు గ్రహించును పయోనిధి, దాశరధి లకు వ్యుత్పత్త్యర్థాలు గ్రహించును.<br>• దేహం నీరములకు పర్యాయపదాలు గ్రహించును.<br>• నీ కరుణాకటాక్ష వీక్షణముసరై నిరీక్షించుచున్నారము మకరంద బిందుబృందరస స్పందన సుందనమ మాతృభాషయే. | • వ్యక్తీకరణ – సృజనాత్మకతలో లఘుప్రశ్నలు లో ‘ఆ’ ప్రశ్నకు జవాబును సోదాహరణంగా రాయండి.<br>• దానం వల్ల కలిగే మేలు గూర్చి మిత్రునికి లేఖ రాయగల్గును. లాలన, ఘనత, ముష్కరులకు అర్థములు, భాస్కరునకు వ్యుత్పత్త్యర్థము, లక్ష్మీ, పయోనిధిలకు పర్యాయపదాలు.<br>• అడిగెదనని .... నడుయుడుగున్, చూరుకు, తారుకు, యేరుకు, నారకు, దారువును వాడు. |

విషయం : తెలుగు

| వ.సం./వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | విసర్గ సంధి సూత్రములను తెలియజేయుట | • వీటిని వృత్త్యను ప్రాస అంకారముగ గుర్తించును.<br>• విసర్గసంధి ఉదాహరణలను అవగతము చేసుకొనును.<br>• మనశ్శాంతి, అంతరాత్మ దుష్కరము, మనస్తాపం. | • నరవరువులలోనలను వృత్త్యానుప్రాస అలంకారముగ గుర్తించి రాయును. విసర్గసంధి గూర్చి కూలంకషముగ తెలుసుకుని రాత పుస్తకములో నమోదు చేయును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 7 | **పాఠం పేరు మా ప్రయత్నం**<br>• చదవండి ఆలోచించి చెప్పండి. ఒక పుస్తకం యొక్క విలువను తేల్చే ముందు మాట గూర్చి తెలుపుట. క్రొత్త శతాబ్ది .... ఎంతో గర్వమనిపించిది వరకు వివరించుట పుస్తక ముద్రణావశ్యకతను, చరిత్రనిర్మాతలుగ స్త్రీలు ఏ రకంగా ప్రధానంగా ఉన్నారో తెలపడం.<br>• సామాన్యంగా స్త్రీలకు.......... చరిత్ర కొత్తగా పరిచయం అయినట్లనిపించింది. వరకు తెలపడం. చరిత్రపై రచయితల అభిప్రాయాలు, సామాన్యుల సాహసం. రచయిత్రులు పొందిన ప్రేరణ రచయితల పరిమితులు, పద్ధతి, రచయితల ఉత్సాహం. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | • చదవండి. ఆలోచించి చెప్పండిని అవగతం చేయటం. నేపథ్యం, ప్రక్రియ, కవిపరిచయాలు తెలుపుట.<br>• స్త్రీల అనుభవాలు తెలుపుట. శతాబ్దపు సామాజికాభివృద్ధిలో సామాజిక మార్పులలో స్త్రీల భాగస్వామ్యం, పుస్తకం ముద్రించాలను కోవడం, వివిధ రంగాలలో కృషి చేసిన వారిని ఒక చోటికి తీసుకురావడం స్త్రీల చరిత్ర తెలుసుకొన్న రచయితలకు మరింత ఉత్సాహం కలగడం తెలియజేయటం.<br>• సామాన్యంగా స్త్రీలకు .......... చరిత్ర కొత్తగా పరిచయం అయినట్లనిపించిది లకతు వివరించడం. చరిత్రలో స్త్రీలకు గల స్థానం, స్త్రీలు చేసిన పోరాటాలు, స్త్రీలు చూపిన వారసత్వం, రచయితలు స్త్రీల అనుభవాలు ఆ స్త్రీల నుండి సేకరించుట మొ॥వి. | • చదవండి - చెప్పండి. చదివి అవగతం చేసుకొనును.<br>• నేపథ్యం ప్రక్రియలను గూర్చి తెలుసుకొనును. స్త్రీల అనుభవాలు గ్రహించును.<br>• 20వ శతాబ్ది - స్త్రీల పోరాటాలు - పుస్తక ముద్రణ - విషయ సేకరణ - పుస్తక ముద్రణకు, విషయసేకరణకు చేయవలసిన కృషిని అవగతము చేసుకొనును.<br>• విద్యార్థి శ్రవణం మరియు పఠనం ద్వారా స్త్రీల పోరాటాల గురించి అవగతము చేసుకొనును. | • చదవండి ఆలోచించి చెప్పండి 13 ప్రశ్నలకు జవాబులు సేకరించును. కవిపరిచయం సేకరించును స్త్రీల అనుభవాలు సేకరించును.<br>• పుస్తకముద్రణకు కావలసిన వనరులను గూర్చి తెలుసుకొనును.<br>• పోరాటాల గురించి విషయసేకరణ చేయును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • ప్రతివాళ్ళు ప్రశ్నించారు........ మా కృతజ్ఞతలు వరకు విషయం వివరించటం. మేకప్ రంగంలో ఆడవారికి స్థాన లేకపోవడం, స్త్రీల కరదిలికను నియంత్రించే విధానం, స్త్రీల చరిత్రను తిరిగి రాయటానికి అనువైన సమయం, చరిత్ర గల స్త్రీలను ఎన్నిక చేయటం, ముందు మాట తెలుగు, ఇంగ్లీషులలో ముద్రించటం - పుస్తక ముద్రణకు పలు విధాలుగ సహకరించిన వారిని అందిని తెలుపుట. వారికి కృతజ్ఞతలు తెలుపు మొదలైన వాటిపై విద్యార్థి నుండి అవగాహనను రాబట్టం. | పాఠ్యగ్రంథం, క్యూ ఆర్ కోడ్, అంతర్జాలం, యూట్యూబ్ | • మాదరి పఠనముచే విద్యార్థులకు ఆసక్తిని, పాఠ్యాంశ అవగాహనను కలిగించటం. కందుకూరి రాజ్యలక్ష్మి అభిప్రాయం. పావలా శ్యామలగారి విమర్శ, షావుకారు జానకి గారి ఇంటర్వ్యూ తెలుపుట.<br>• పుస్తకములో స్త్రీల ఎన్నిక క్రమము తెల్పుట.<br>• ఫొటోగ్రాఫర్, గౌరవ సలహాదారులు, గ్లోసరి, పుస్తకరూప, శిల్పి, అస్మిత, జీవిత విశేష సేకరణ కర్త, కంపోజ్ చేసిన వారిని గూర్చి తెలుపుట. పలు విధాలుగ సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలనే విషయాన్ని తెలుపుట. | • మాదిరి పఠనముపై అవగాహనతో మౌన పఠనముగావించి విషయావగాహనపెంచుకొనును. కె.రాజ్యలక్ష్మి, పావలా శ్యామల, షావుకారు జానకిగార్ల అభిప్రాయాలు గ్రహించును. స్త్రీల ఎన్నిక క్రమము గుర్తించును. పుస్తకము ఎలా రూపుదిద్దుకున్నది గ్రహించును.<br>• కృతజ్ఞతలు ఉపకారం చేసిన వారికి చెప్పాలని గ్రహించును. | |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఇచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • అవగాహన – ప్రతిస్పందనపై అవగాహనను రాబట్టుట.<br><br>2. వ్యక్తీకరణ – సృజనాత్మకత, లఘు, వ్యాస, సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు రాబట్టగలగటం. | | • అవగాహన ప్రతిస్పందన విద్యార్థుల నుండి జవాబులు రాబట్టుట.<br>• 20వ శతాబ్ది, బాలికా విద్య – ఆవశ్యకత, నీకు నచ్చిన మహిళ గుణ గణాలు, మహిళల సాధికారికత – స్వావలంబన – మహిళలప్రగతి మొదలైన విషయాలపై విద్యార్థుల నుండి చర్చ రాబట్టం. సందర్భాలను, గద్యములో ప్రశ్నలకు జవాబులను గుర్తింప చేయటం.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత లఘు ప్రశ్నలకు జవాబులు రాబట్టుట. | • అవగాహన – ప్రతిస్పందనలోని ప్రశ్నలకు జవాబులను గుర్తించగల్గును. వివిధ విషయాలపై పాఠం ఆధారంగ చర్చించును.<br>• సందర్భాలను, గద్య ప్రశ్న జవాబులను గుర్తించును.<br>• వ్యక్తీ .... నాత్మకత లఘు ప్రశ్నలు సామాన్యంగా స్త్రీలకు చరిత్రనిర్మాతలుగ గుర్తింపు దొరకదు అనే వాక్యానికి ఏకీభవిస్తూ జవాబు రాస్తారు. రచయిత్రులు సంకలనం చేసిన పుస్తకానికి మహిళా వరణం అనే పేరు సరిపోయిందని ఎందుకు భావించారో తెలుపుతారు. | • పాఠ్యాంశము ఆధారంగ అవగాహన ప్రతిస్పందన విషయాలపై చర్చించగల్గును. సందర్భాలు గుర్తించి రాయగలుగును. పరిచిత గద్యం చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించును. పాఠం ఆధారముగ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గుర్తించను.<br>• వ్యక్తీకరణ – సృజనాత్మకత ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగినక్రమాన్ని అని స్త్రీల గురించి ఎందుకు పేర్కొన్నారో తెలియజేస్తాడు. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| 8 | • వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాబట్టగలగటం.<br>• భాషాంశాలు | | • వ్యాసరూప ప్రశ్నలకు విద్యార్థుల నుండి జవాబు రాబట్టుటయ చరిత్ర నిర్మాతలుగ స్త్రీలు ప్రధానంగా ఉన్నారనుటకు కారణాలను విద్యార్థుల నుండి రాబడతాను. ఈ స్త్రీ లందరు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలుచుకుంటే మా గుండెలు బరువెక్కాయి అనడంలో పీఠికా కర్తల ఆంతర్యం విద్యార్థులచే చెప్పిస్తాను.<br>• సృజనాత్మకత - స్త్రీవాద రచయిత్రి - విద్యార్థి ముఖా ముఖిని విద్యార్థిచే చెప్పించటం.<br>• మహిళా గూర్చి కరపత్రం విద్యార్థిచే రాయించగలగటం.<br>• భాషాంశాలు - పదజాలం పద్ధతి, స్మరణ, స్త్రీలకు పర్యాయపదాలు గుర్తింప చేయటం<br>• అంత్యానుప్రాసాలంకారాన్ని గుర్తింపజేయటం. | • వ్యాసరూప ప్రశ్నలకు జవాబు రాయగల్గుతాడు.<br>• చరిత్రనిర్మాతలుగ స్త్రీలు ఉన్నారనుటకు కారణాలు రాయును.<br>• విద్యార్థి ముఖాముఖి ప్రశ్నావళిని తయారు చేసిరాయును.<br>• స్మరణ, పద్ధతులకు పర్యాయపదాలు గుర్తించి రాయును. అప్పుడు మా కులం వారిని ఆడవద్దన్నారు. తర్వాత అన్ని కులాల వారిని ఆడ వచ్చన్నారు. అంత్యానుప్రాసలంకారము గుర్తించి రాయును. | • వ్యాసరూప ప్రశ్నలకు సమాధానము సేకరించును<br>• పీఠికా కర్తల ఆంతర్యం పాఠ్యాంశము నుండి గ్రహించును, జవాబు రాయును.<br>• మహిళకు ధైర్యము కల్పిస్తూ కరపత్రం రాయగల్గును.<br>• స్త్రీకి పర్యాయపదాలు గుర్తించి రాయును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | • పదజాలం<br><br>• వ్యాకరణాంశాలు. వాక్యరకాలు గుర్తింప చేయటం. | | • జాతీయాలు, పదాల వివరణ విద్యార్థులచే చెప్పించుట గుండెలు బరువెక్కడం, నీరు కారిపోవడం, కనువిప్పు కాలధర్మం చెందడం, తునాతునకులు కొన్ని పదాలకు వివరణ చెప్పించటం.<br><br>• వాక్యములోని రకాలను గుర్తింప చేయటం. దయచేసి నన్ను కాపాడు.<br><br>• సంధులు గుర్తింప చేయుట<br><br>• సమాసములు గుర్తింప చేయుట<br><br>• ఉదాహరణలను బట్టి అలంకారాన్ని గుర్తింపజేసి సమన్వయం రాయించడం<br><br>• అవ్యయీభావ సమాసాన్ని గుర్తింప చేయడం. | • కనువిప్పు, కాలధర్మం చెందటం. ఇవి వాడు సందర్భాలను తెలుపును.<br>• అరగతాంబూలం, విజయోత్సాహంలను వివరించును.<br>• వాక్యరకాలు గుర్తించును.<br>• దయచేసి నన్ను కాపాడు మొదలైన రకములు గుర్తించి జవాబు రాయును.<br>• నిరాశ, ఆనందాన్నిచ్చిన సంధులు గుర్తించి రాయును.<br>• సమాస పదముస్త బట్టి సమాసము గుర్తించి రాయును<br>• సుదతీ నూతన మదనా మదనాగ, మానవాని ప్రయత్నం మానవా, తండ్రి వీరిజేరుమని మెడి తండ్రి తండ్రి' లు అలంకారాన్ని గుర్తించిసమన్వయం చేయును. ఆ బాలగోపాలం యథాశక్తి లను అవ్యయీభావ సమాసముగ గ్రహించును. | • గుండెలు బరువెక్కడం, నీరు కారిపోవటం, తునా తునకలులకు సందర్భాలు రాయును.<br>• సామాజిక మార్పు, సామాజికాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం లకు వివరణ రాయుము,<br><br>• సహస్రాబ్దం, జీవనోపాధి, మేమంతా' లను విడదీసి సంధి సూత్రములు రాయండి.<br><br>• ప్రతి దినం, అనువర్షం, అనుకూలం, యథామూలం, ప్రతిమాసం, సమాసములను గుర్తించి రాయును. |

విషయం : తెలుగు

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
